విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 5-40	రు. 6-00
3 నెలలకు	16-20	18-00
6 నెలలకు	32-40	35-00
సంవత్సరమునకు	64-80	70-00

ఆదివారంతో సహా దినపత్రిక 18 పైసలు

VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

704413

సంపుటి 24 సంచిక 19 | విజయవాడ 24-4-74 బుధవారం | 4 పేజీలు 18 పైసలు

గుణము లక్షలాడుల్లు సుప్రయోగించు సాధారణము పాకెట్టు తీపు ఉప్పు
నంజ గూడు పంచదారి
నమ్మకమైన ఆయుర్వేద ఔషధములు
అతిమంటికి - నరముల బలవృద్ధి టానిక్
బిజిలా - ఆరోగ్యమును వృద్ధిపరచును
బంగారమలక లేహము
మా స్టాకిస్టులుగా నుండుట మీ కిష్టమేనా!

"అన్ని కొరతలంటారుగని, కోరికలు తుపాకులకు బుల్లెట్లు గుర్తెరగలేవండి?"

మే 3 కార్యాచరణ

ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా రాష్ట్రవ్యాపిత హర్తాళ్

వామపక్షాల, ప్రజాసంఘాల పిలుపు

హైదరాబాద్, ఏప్రిల్ 22

ధరల పెరుగుదలకు, నిరుద్యోగానికి, బ్లాక్ మార్కెటింగ్‌కు దారితీసిన ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా వచ్చే నెల 3 వ తేదీన రాష్ట్రవ్యాపిత హర్తాళ్‌ను పెద్దఎత్తున నిర్వహించి ప్రదర్శనలను సభలను జరుపవలసిందిగా నేడిక్కడ జరిగిన వామపక్ష పార్టీల, ప్రజా సంఘాల ప్రతినిధుల సమావేశం రాష్ట్ర ప్రజలకు పిలుపిచ్చింది

హర్తాళ్‌ను పూర్తిగావిజయవంతం చేసేందుకు అన్ని స్థాయిల్లోనూ తక్షణ సంయుక్త కమిటీలను ఏర్పరచవలసిందిగా వామపక్ష, ప్రజాతంత్ర పార్టీలకు, గ్రూపులకు, ప్రజాసంఘాలకు విజ్ఞప్తిచేసింది

గవర్నర్ పౌంత్రి వద్దగల సర్వాన్ హాల్‌లో యీ సమావేశం జరిగింది

దేశవ్యాపిత కార్యాచరణకు జాతీయ స్థాయిలో సంయుక్త కార్యాచరణను పిలుపిస్తూ వామపక్ష ప్రజాతంత్ర పార్టీలు చేసిన ప్రకటన పట్ల సమావేశం హర్షం ప్రకటించింది

మే 3 వ తేదీ జరిగే విరవన కార్యాచరణలో పెద్దఎత్తున పాల్గొనవలసిందిగా గ్రామీణ, పట్టణప్రాంతాలలోని కార్మికులకు ఉద్యోగులకు యీసమావేశంవిజ్ఞప్తి చేసింది

ప్రజల అసంతృప్తిని ప్రత్యక్ష దోపిడి పట్టించేందుకు అభివృద్ధి విరోధకపార్టీలు, శక్తులు, స్వార్థపరవర్గాలుచేసే యత్నాలపట్ల అప్రమత్తతతో వుండవలసిందిగా ఈ సమావేశం కోరింది

అధ్యక్షవర్గంలో శ్రీయుతులు నందూరి ప్రసాదరావు, కె ఎల్ మహేంద్ర, కీలర్ సింగ్ లమ్కరీలున్నారు

తీర్మానాన్ని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ ప్రతిపాదించగా రాష్ట్ర సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ టి బాలకోటేశ్వరరావు బలపరిచారు.

తమ్మారెడ్డి ప్రసంగం

ఈ సందర్భంగా ప్రసంగిస్తూ తమ్మారెడ్డి యిలా అన్నారు

మే 3 న జరిగే హర్తాళ్ బహిరంగ ఉద్యమానికి నాంది పలకనున్నది దాన్ని సమైక్యంగా ముందుకు తీసుకెళ్ళాలి భారత ప్రభుత్వ పెట్టుబడిదారీ ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంది

రూపాయి విలువను 1960 తో పోలిస్తే 29 రెట్లు పడిపోయింది కార్మికుల వినియోగాన్లో పెద్ద కోతపడింది రాష్ట్రంలో పారిశ్రామిక అదాయం చూస్తే 6 9 శాతమే ఉంది. ఇతర ప్రదేశాలకంటే పోల్చిచూస్తే 55 లక్షల మంది వ్యవసాయ కార్మికుల జీవనపరిస్థితులు దుర్భరంగా ఉన్నాయి

వారికి కనీసవేతనాలిచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ దాని అమలుకు తగిన యంత్రాంగం లేదు ప్రకటనలు, వాగ్దానాలూ ఎన్నో వినిపిస్తున్నాయి కానీ ఒకటి అమలు కావడంలేదు ఆందగాండీతనం, అవినీతితో నిండిపోయిన ఈ యంత్రాంగంపై ప్రభుత్వం అధారపడడంవల్లనే యిలా జరుగుతోంది పెట్టుబడిదారీ అభివృద్ధి వంతాలో తెలంగాణలు చేసుకోకుండా ప్రజల జీవన పరిస్థితులు మెరుగుచేయడం కల్లా ప్రజల అసంతృప్తిని పక్కదోవలు పట్టించడానికి అభివృద్ధి విరోధకపార్టీలు యత్నాలను ప్రగతిశీల శక్తులు తిప్పికొట్టాలి ప్రజాశక్తిని మెరుగుపరచడానికి వామపక్ష ప్రజాతంత్రశక్తుల సమైక్య కార్యాచరణఅవసరం మే 3 తో యీ కార్యాచరణ ఆగిపోదు. అది నాంది మాత్రమే ఈ పోరాటాన్ని నిరంతరాయంగా కొనసాగించాలి

శ్రీ బాలకోటేశ్వరరావు తీర్మానాన్ని బలపరుస్తూ ప్రజల పరిస్థితి మెరుగుచేయడానికి బహిర్గత వేదిక ఎంతో ఉపయోగపడుతుందన్నారు

సమావేశానికి కమ్యూనిస్టు పార్టీ, మార్క్సిస్టుపార్టీ, సోషలిస్టుపార్టీ, ఎస్ ఎస్ టి యూ సి, ఎస్ ఎన్ టి యూ, హెచ్ ఎం పి, బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య, ప్రదేశ్ ఎన్ జి ఓ అసోసియేషన్, తంతి తపాలా ఉద్యోగుల సంఘం నాలవ తరగతి ఉద్యోగుల సంఘం, ఆల్ పాస్ట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రైతు సంఘంమొదలయిన 40 సంఘాలు హాజరయ్యాయి

తీర్మానంపై చర్చలో 17 మంది పాల్గొన్నారు మూడున్నర గంటలపాటు జరిగిన

(మిగతా 3 వ పేజీలో)

ఇటీవలి లోకం

పాదత్‌పై హత్యా ప్రయత్నం విఫలం

పీటిఐ, ఏప్రిల్ 23

గత శుక్రవారం కైరో కిటాపట్లో జరిగిన హత్యా ప్రయత్నంనుండి ఈజిప్టు అధ్యక్షుడు అన్వర్ సాదాత్ గాయపడకుండా తప్పించుకోగలిగారని పీటిఐ వార్తాసంస్థ కథనం నేడు ప్రకటించింది

గత గురువారంనాడు సాయంత్రం 4 00 లకు 52 సంవత్సరాల వయస్సుగల అన్వర్ సాదాత్ మోటార్ కేడ్‌లో వెళుతుండగా, ఆయనపై హత్యా ప్రయత్నం జరిగింది

ఒక తెలుగు దాడి సమీప ఆకాశపట్టపై తుపాకులతో దాడి జరిపినప్పటికీ 11 మంది తప్పిపోయినట్లు, 8 మంది గాయపడినట్లు ఈజిప్టు వార్తాసంస్థ తెలియచేస్తోంది.

తనిఖీయినజాబితాలో అన్వర్ సయీద్‌తో పాటు సాదాత్ దాడిగావ్డులు వున్నారు.

శ్రీలంకలో కర్ఫ్యూ విత్తివేత

కొలంబో, ఏప్రిల్ 22

అల్లర్లను నిరోధించడానికి నిన్న విధించిన 23 గంటల కర్ఫ్యూను శ్రీలంక ప్రభుత్వం నేడు ఎత్తివేసింది టాస్ తెలిపింది

ప్రదర్శనలు, సభలపై విధించిన నిషేధాన్ని కొనసాగించడానికి ప్రతిపక్షం నిన్నటివరకు ప్రయత్నము చేయలేదు నిన్న అత్యంత శాంతియుతమైన ఆదివారం" అని అధికారి ప్రకటించారు ఎటువంటి అల్లరి జరగలేదనీ అధికార ప్రకటిని చెప్పారు

'అత్యవసర సరుకులపై ప్రభుత్వ అజమాయిషీ'

ప్రభుత్వం వెనుకాడదని రాజ్యసభలో శ్రీ గణేష్ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

ధరలు పెరిగిపోతున్న దృష్ట్యా, అత్యవసర వస్తువులను ప్రభుత్వం పూర్తి అజమాయిషీ క్రిందికి తీసుకోవడానికి వెనుకాడేదేదీ అర్థికశాఖ స్టేట్‌మంత్రి శ్రీ కె ఆర్ గణేష్ నేడు రాజ్యసభలో చెప్పారు.

ప్రస్తుత ధరల పరిస్థితి ఆందోళన కలగచేస్తోందనీ, ఈ పరిస్థితిని అదుపుచేయనిచో రాజకీయ, సాంఘిక దుష్పరిణామాలు తప్పవనీ ఎర్పడతాయని అన్నారు

ఈ సంవత్సరం ఫిబ్రవరి 23 - మార్చి 30 తేదీలమధ్య ధరలు సూచీలో అన్ని వస్తువుల ధరలు 2 5 శాతం పెరిగిపోయాయని ఆహార వస్తువుల ధరలు 1 5 శాతం పెరిగాయనీ కిరోసిన్ ధర నివారీతంగా పెరిగిందనీ చెప్పారు

1974-75 బడ్జెటు ప్రతిపాదనలు ధరల పెరుగుదలకు కొంతవరకు కారణమనీ 1973 మే నుండి బ్యాంకు వడ్డీ రేటు హెచ్చింపడంద్వారా సుమారు రు 400 కోట్లు బ్యాంకు రిపాజిట్లను దుబారాలు యివ్వడానికి వీలుకాకుండా చెయ్యడంద్వారాను ఋణ విధానం తీవ్రతరం చెయ్యడంద్వారాను చెప్పారు

వస్తుసరఫరాలు 1973 74 సంవత్సరంలో దేశ్యు సరవరా అభివృద్ధిరేటు 1972 73 లో 1 0 7 శాతం వుండగా 14 7 శాతానికి తగినట్లు చెప్పారు

1973 అక్టోబరు ఆఖరుకు, 1974 మార్చి ఆఖరుకు మధ్య డబ్బాలు రు. 16 కోట్లు తగ్గాయనీ, అదే కాలంలో రిజర్వుబ్యాంకు ప్రభుత్వానికి యిచ్చే రుణం కూడా రు. 51 కోట్లు తగ్గిందనీ చెప్పారు.

పశ్చిమాసియా దేశాలకు ఎగుమతులు పెంచే పథకం

రాజ్యసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

మూడు దిగుమతి అర్థం పెరగడం దృష్ట్యా పశ్చిమాసియా దేశాలకు ఎగుమతులు పెంచడానికి అవసరమైన ఒక పథకాన్ని ప్రభుత్వ వాణిజ్యసంస్థ రూపొందించిందని వాణిజ్యశాఖ డిప్యూటిమంత్రి శ్రీ ఎ పి జాన్జి నేడు రాజ్యసభలో తెలిపారు

సిమెంటు ఇనుముతయిర్యం వంటదార, వస్త్రాలు జాట్ వస్తువులు మసాలా దినుసులు ఎగుమతి చేయబడతాయని తెలిపారు

రు 27392 డెమరేజి చెల్లింపు

బొంబాయి రేవులో దిగుమతి అయిన కూస్ ఫ్రెంబుకు ప్రభుత్వ వాణిజ్యసంస్థ రు 27 92 లక్షల డెమరేజి క్రింద చెల్లించాల్సి వచ్చిందని నేడు రాజ్యసభ సభలో తెలియచేయబడింది

గుజరాత్‌లో ఎన్నికలు జరపాలని డిమాండు

గుజరాత్, పుదుచ్చేరిలో ఎన్నికలు ఆగస్టులోపల జరపాలని, లేకపోతే రాష్ట్రపతి ఎన్నిక వాయిదా వేయాలని నేడు లోక్‌సభలో సోషలిస్టుపార్టీ సభ్యులు శ్రీ మధు లిమాయే డిమాండు చేశారు.

మే 6 వ తేదీన శ్రీ వెంగళరావు ఢిల్లీ ప్రయాణం

హైదరాబాద్, ఏప్రిల్ 23

హైదరాబాద్‌లో కేంద్ర విశ్వవిద్యాలయం ఏర్పాటు విషయమై తర్పరుచుటకు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు మే 6 న ఢిల్లీ వెళతారు

సుప్రీంకోర్టు తీర్పుకంటే ప్రకారం కేంద్రవిశ్వవిద్యాలయాన్ని నెలకొల్పాల్సి వుంది

విశ్వ విద్యాలయాన్ని త్వరగా ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి ఒత్తిడి చేయగలరు

రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి సుప్రీంకోర్టు తీర్పుకంటే విధేయతనిచ్చిన విధులను కేంద్రం త్వరగా విధులరచేయాలని కూడా ఆయన కోరుతారు.

యుద్ధ ఖైదీల తరలింపు

అంబాలా, ఏప్రిల్ 23

అమృతసర్ వద్ద వాఘా సరిహద్దు ద్వారా యీరోజు 34 మంది అధికారుల పాక్ విర్యం దిగువతోపాటు 841 మంది పాకిస్తాన్ యుద్ధ ఖైదీలను పాకిస్తాన్‌కు తరలించారు.

రైల్వే సమ్మెపై వాయిదా తీర్మానం

లోక్‌సభలో శ్రీ ఎస్. ఎం. బెనర్జీచే; స్పీకర్‌చే అనుమతి నిరాకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

రైల్వే ఉద్యోగుల ఆకస్మిక తలపెట్టిన సమ్మెపై నేడు లోక్‌సభలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ఎస్ ఎం. బెనర్జీ వాయిదా తీర్మానం ప్రతిపాదించారు

వాయిదా తీర్మానాన్ని అనుమతించేందుకు స్పీకర్ ధిల్లాన్ నిరాకరించారు అందుకే ఈ సమస్యను మరో రూపంలో తర్పించే అవకాశాన్ని కల్పించేందుకు ఆయన అంగీకరించారు

అనేక రైల్వే యూనియన్లు సమ్మె నోటీసును జారీచేయడంతో రైల్వేలలో తీవ్ర పరిస్థితి ఏర్పడిందని శ్రీయుతులు యస్ యం బెనర్జీ, త్రోత్తిరియాదాసు, దినేష్ భట్టాచార్య, మధుదండావతే, శ్రీ మతి పార్వతీకృష్ణన్ ప్రశ్నలు అన్నారు

పరిస్థితి చేయిదాటి పోకముందు సభలో ఈ విషయంపై చర్చ జరగాలని వారు కోరారు రైల్వే ఉద్యోగుల సమ్మెవల్ల తీవ్ర పరిణామాలు ఏర్పడుతాయని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ పరిస్థితిప్రకటన గుర్తించాలని కోరారు

ఈ విషయంపై సభలో ఒక ప్రకటన చేయవలసిందిగా రైల్వేమంత్రిని వారు కోరారు

ప్రభుత్వం కొందరు రైల్వే కార్మికులను అరెస్టుచేసి నిర్బంధించు చర్యలను పాల్పడ్డారు

టాన్సీ కొందరు సభ్యులు విమర్శించారు

ఈ విషయాన్ని సభలో గతంలో ప్రస్తావించినప్పుడు, సభలో ఒక ప్రకటన చేయవలసిందిగా డిప్యూటీ స్పీకర్ రైల్వే మంత్రిని కోరటాన్ని సభ్యులు నేడు ప్రస్తావించారు. అలా జరిగి వుంటే మంత్రి ప్రకటన చేసేట్లు చూడగలనని స్పీకర్ హామీ ఇచ్చారు.

శాంతియుత సహజీవన సూత్ర ప్రాధాన్యత

కాంసామాల్ మహాసభలో బ్రెజ్నెవ్ ప్రసంగం

మాస్కో, ఏప్రిల్ 23

అభివృద్ధి నిరోధకశక్తుల సామ్రాజ్యవాద దురాక్రమణలను అరికట్టండి మానోయిస్టు వాయుశక్తుల పరుగు ప్రపంచమను అరికట్టండి మనం క్రమేణా కష్టతరమైన అంతర్జాతీయ ఉద్రిక్తత పరిణామక్రమంలో నడుస్తున్నామని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి లియోనిడ్ బ్రెజ్నెవ్ నేడిక్కడ చెప్పారు

సోవియట్ కాంసామాల్ 17 వ మహాసభలో ప్రసంగిస్తూ బ్రెజ్నెవ్ యిలా చెప్పారు శాంతియుత సహజీవన సూత్రం అంతర్జాతీయ సంబంధాల అనుభవంలో లోతుగా దాచుకొనిపోయిన అనుయుద్ధ ప్రమాదాన్ని దూరంగా నెట్టివేస్తోందని అన్నారు

అణుయుద్ధ పరుగుల అభివృద్ధి మానవ జాతి ప్రయోజనాలకు తోడ్పడి సామాజిక కాలవృద్ధి ప్రజల సామాజిక జాతీయ విముక్తికై పోరాడేందుకు అత్యంత అనుకూలమైన పరిస్థితులను సృష్టిస్తుందని బ్రెజ్నెవ్ చెప్పినట్లు టాస్ తెలిపింది

పార్టీ, ప్రజలు, రక్షణ, ఇనుము, కర్మాగారాలను ఎంతగానో పటిష్టపరిస్తున్నారని, వారు సృష్టించిన కర్మాగారాలలో వాస్తవ మానవ జీవితాన్ని ప్రతిబింబించడమేకాక కమ్యూనిజంకోసం స్వార్థరహితంగా కృషి చెయ్యవలసిందిగా సోవియట్ ప్రజలను ఉత్సాహ పరుస్తాయని తెలిపాను

మన సాహిత్యం వీర సోవియట్ ప్రజల రక్తమాంసాలతో కూడివుంటాయనీ మన దేశంతోపాటు మన సాహిత్యం కళలు పెరిగి పరిణతి చెందాయనీ, కళాగ్రామీకు చేరుకునాయనీ చెప్పారు

సాంఘిక సంక్షేమశాఖ హాస్టళ్ళ పనితీరు పరిశీలనకు కమిటీ

శ్రీ వంకా సత్యనారాయణ అధ్యక్షతన

హైదరాబాద్ ఏప్రిల్ 23

షెడ్యూలు కులాలు వెనుకబడిన తరగతుల వారికోసం సాంఘికసంక్షేమశాఖ నిర్వహిస్తున్న ప్రభుత్వ హాస్టళ్ళ పనితీరును పరిశీలించి, వాటి పని తీరును మెరుగుపరచేందుకు తగిన సిఫార్సులు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది

ఈ కమిటీ అధ్యక్షులుగా కమ్యూనిస్టు శాసన సభ్యులు శ్రీ వంకా సత్యనారాయణ నియమించబడ్డారు

కమిటీసభ్యులుగా శ్రీయుతులు శ్రీ ఎం నానాదాస్, కత్తుల సత్యన్న, జి సూర్యనారాయణ, యం శేషన్న (అందమూరాసన సభ్యులు) నియమించబడ్డారు.

సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్ వర్సనల్ అసిస్టెంట్ ఈ కమిటీ కార్యదర్శిగా వుంటారు

అవసరమని భావిస్తే జిల్లాలలో మా ఇంటర్నగరాలలోనూగల వసతి హాస్టళ్ళను ఈ కమిటీ సందర్శించవచ్చు

ఒక మాసం రోజులలగా ఈ కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తుంది

మహారాష్ట్ర ఉపఎన్నికలలో కాంగ్రెసు గెలుపు

పూనా ఏప్రిల్ 23

అహ్మద్‌నగర్ నియోజక వర్గంనుండి మహారాష్ట్ర శాసనసభకు జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీమతి లతాదాయ్ శ్రీకృష్ణజాంబే పెద్దమెజారిటీతో గెలుపొందినట్లు నేడిక్కడ ప్రకటించబడింది

గత ఆదివారంనాడు ఈ నియోజక వర్గంలో పోలింగ్ జరిగింది

కార్మిక

బొంబాయి, ఏప్రిల్ 23

కార్మిక నియోజకవర్గంనుండి మహారాష్ట్ర శాసనసభకు జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ సుశీల్‌కుమార్ షిండే పెద్ద మెజారిటీతో గెలుపొందారు

ఈ నియోజకవర్గంలోకూడా గత ఆదివారం పోలింగ్ జరిగింది

కాంగ్రెస్ అభ్యర్థికి 28,384 ఓట్లుగా, ఆయన సమీప ఇండిపెండెంట్ ప్రత్యర్థికి 6718 ఓట్లు వచ్చాయి

కృష్ణానదీ జలాల ట్రిబ్యునల్‌కు రు.41 లక్షలుఖర్చు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

కృష్ణ గోదావరి,నర్మదా జలాల వివాదాలపై ఏర్పాటు చేయబడిన ట్రిబ్యునళ్ళకు మార్చి అఖరువరకు రు 41 లక్షల 75 వేల 900 ఇచ్చివేయబడిందని జలవిద్యుత్‌శాఖ డిప్యూటీమంత్రి శ్రీ సిద్ధేశ్వర్‌ప్రసాద్ నేడు లోక్‌సభలో చెప్పారు

ప్రజల దృష్టిని ప్రక్కదార్లు పట్టించేసరిహద్దువివాదాలు

గౌహతిలో శ్రీ రాజేశ్వరరావు ప్రకటన

గౌహతి, ఏప్రిల్ 23

రాష్ట్రాలమధ్య సరిహద్దు వివాదాలను తిరగదోడటానికి, భాషా ప్రాతిపదికపై ఒక రాష్ట్రంనుంచి మరో రాష్ట్రానికి ప్రాంతాలను బదిలీ చేయటానికి తమపార్టీ వ్యతిరేకమని భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరరావు నేడిక్కడ పత్రికాగోష్ఠిలో ప్రకటించారు,

అస్సాం,మేఘాలయ సరిహద్దువివాదంపై కమ్యూనిస్టుపార్టీ వైఖరిని గురించి ప్రశ్నించగా, ప్రజలదృష్టిని ఈ విషయాలోకి మళ్ళించటానికి జరుగుతున్న, దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభం అధిక ధరలవంటి సమస్యలను ప్రతిఘటించేందుకు ప్రజలను బలపరచాలని అయనన్నారు

అమెరికా సామ్రాజ్యవాదుల ప్రోత్సాహంతో అభివృద్ధి విరోధక శక్తులు, దేశభద్రతను ప్రమాదాన్ని కలుగజేసే వివాదాలను లేవనెత్తున్నాయి అస్సాంలో "ఉదయగిరి" రాష్ట్రాన్ని ఏర్పాటుచేయాలనేవివాదం లాగే దేశంలోని వివిధ ప్రాంతాలలో ప్రత్యేక రాష్ట్రాల ఏర్పాటుకోసం జరిగే ఉద్యమాలు రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తికోసంజరిగే ఉద్యమాలకు అమెరికానుంచి నిధులు అందటానికి సంబంధించి కమ్యూనిస్టుపార్టీ వద్ద బలమైన సమాచారం వుంది అని అయన తెలిపారు

కల్లోలాలను సృష్టించేందుకు "కీలకమైన తూర్పు ప్రాంతంలో అమెరికా దౌత్యాధికారులు, సి ఐ ఎ ఏజెంట్లు కర్యటించటాన్ని కేంద్ర ప్రభుత్వం అనుమతించటాన్ని శ్రీ రాజేశ్వరరావు ఖండించారు.

ప్రమాదకర వివాదాలు

రాష్ట్ర శాసనసభలను, పార్లమెంటును రద్దు చేయాలన్న వివాదాలు అభివృద్ధి విరోధకమైనవి,ప్రమాదకరమైనవికూడా దేశంలో అవాంతరాలన్నిసృష్టించి అభివృద్ధిని విరోధకశక్తులు చేస్తున్న ప్రయత్నాలలో భాగమే యిలా దేశాన్ని అంధీర పరచేందుకుఈ దిమాండ్లు దోహదం చేస్తాయని ఆయన తెలిపారు.

గుడ్డి కాంగ్రెస్ వ్యతిరేకతను నిరసనాభివృద్ధి విరోధకుల ముద్రలను ఓడించేందుకు ఏకైక్యం కావలసిందిగా వామపక్ష పార్టీలకు శ్రీ రాజేశ్వరరావు విజ్ఞప్తిచేశారు

అభివృద్ధి విరోధక స్వార్థపర వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వాలు లొంగిపోవటంవల్ల తీవ్ర పరిణామ వ్యక్తంచేసి, వామపక్ష ప్రజాతంత్ర శక్తులతో కలసి రావలసిందిగా ప్రగతిశీల భావాలుగల కాంగ్రెస్ వాదులను ఆయన కోరారు

రైల్వే కార్మికుల డిమాండ్లకు మద్దతు

16 లక్షలమంది రైల్వే కార్మికుల న్యాయ

విజయవాడలో

నేటి గరిష్ఠ ఉష్ణోగ్రత 105 8 ఫారన్‌హీట్ డిగ్రీలు.

ఇట్జాక్ రాబిన్ ఎన్నిక

ఇజ్రాయిల్ లేబర్‌పార్టీ నాయకులుగా

టెల్‌అవీవ్, ఏప్రిల్ 23

ఇజ్రాయిల్ మాజీ సైన్యాధిపతి ఇట్జాక్ రాబిన్ ప్రధానమంత్రి శ్రీమతి గోల్డామీర్ స్థానంలో లేబర్‌పార్టీ నాయకులుగా నేటి రాత్రి ఎన్నికయ్యారు

రాబిన్ వాసింగ్‌టన్‌లో ఇజ్రాయిల్ రాయబారిగా పనిచేశారు

రహస్యంగా జరిగిన ఓటింగ్‌లో రాబిన్‌కు 298 ఓట్లు రాగా, ఆయన ప్రత్యర్థి షిమన్ పేరెస్‌కు 254 ఓట్లు వచ్చాయి.

రాబిన్ వయస్సు 52 సంవత్సరాలు. ఇజ్రాయిల్ అధ్యక్షులు రాబిన్‌ను మంత్రివర్గం ఏర్పరచవలసిందిగా కోరుతారు

21 రోజులలో రాబిన్ మంత్రివర్గం ఏర్పరచాలి తరువాత వీరు కాసెట్లుకాక మరో 21 రోజుల వ్యవధి కోరవచ్చును. అప్పటికికూడా మంత్రివర్గం ఏర్పాటుపూర్తి కాకపోయినట్లయితే దేశాధ్యక్షులు మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ఇతర పార్టీల నాయకులను కోరవచ్చును. లేదా తిరిగి ఎన్నికలు జరపాలి.

శ్రీ మదియలగన్ నియామకం

తమిళనాడుప్రణాళికాసంఘం ఉపాధ్యక్షునిగా

మద్రాసు, ఏప్రిల్ 23

తమిళనాడు ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షులుగా శాసనసభ మాజీ స్పీకర్ శ్రీ కె ఎ మదియలగన్‌ను నియమిస్తున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నేడు ప్రకటించారు. శ్రీకరుణానిధి ప్రణాళికాసంఘం అధ్యక్షులు

స్పీకర్ పదవినుండి తొలగించిన అనంతరం అన్నా డి యం, కె లో చేరిన శ్రీ మదియలగన్ తిరిగి డి యం కె లో చేరిన విషయం పాఠకులకు విదితమే

గుల్బర్గాలో కాంగ్రెస్ ఆధిక్యత

గుల్బర్గా, ఏప్రిల్ 23

గుల్బర్గా నియోజకవర్గ నుండిలోక్‌సభకు జరిగిన ఉప ఎన్నికలో నాలుగు అసెంబ్లీ నియోజక వర్గాల ఓట్ల లెక్కింపు పూర్తయ్యేసరికి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ సిద్దారామరెడ్డి 55 వేల ఓట్ల అధిక్యతతో వున్నారు

మరో నాలుగు అసెంబ్లీ నియోజక వర్గాలలో ఓట్ల లెక్కింపు జరుగవలసివుంది

గుత్తపెట్టుబడిదారులను బుజ్జగించే ప్రభుత్వధోరణి

రాజ్యసభలో శ్రీ భూపేష్ విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

బడా వ్యాపారులను సంతృప్తి పరిచేందుకై జాతీయకరణ విధానానికి వ్యతిరేకమైన అది దేశ ఆర్థికాభివృద్ధికి విఘాతం కలిగిస్తుందని నిన్న రాజ్యసభలో కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీ భూపేష్ గుప్తా ప్రభుత్వాన్ని హెచ్చరించారు

పారిశ్రామికాభివృద్ధి మంత్రిత్వశాఖ పనితీరుపై జరిగిన చర్చలో పాల్గొంటూ గుత్త పెట్టుబడిదారుల ఆధిపత్యం క్రింద గల ప్రైవేటు రంగానికి అనుకూలంగా పారిశ్రామిక విధానంలో మార్పు ప్రమాదకరమైనదిగా చిన్నపనిని హెచ్చరించారు

చర్చలో పాల్గొన్న అనేకమంది సభ్యులు దేశంలో పారిశ్రామిక ఉత్పత్తి పడిపోవటం పట్ల తీవ్ర ఆందోళనను వ్యక్తం చేశారు

దిల్లీలో కాలాకాలపుల్ల బహుళ జాతి గొలుసు సంబంధాలు దేశ ఆర్థిక సమాజిక జీవనానికే హానికరమని శ్రీ భూపేష్‌గుప్తా అన్నారు

ఖరగ్‌పూర్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ గవర్నర్లబోర్డు చైర్మన్‌గా శ్రీ ఎ ఎన్ హక్సర్‌ను నియమించటాన్ని ఆయన విమర్శించారు.

చర్చను ప్రారంభించిన డి యం కె సభ్యుడు శ్రీ యస్ యస్ మరిస్వామి మాట్లాడుతూ ఎన్నికల సమయాల్లో ప్రభుత్వ లైసెన్సింగ్ విధానంలో ఆకస్మిక మార్పులు జరుగుతున్నయన్నారు

ప్రదాన పరిశ్రమలకు సంబంధించి లక్ష్యాలను సాధించలేకపోవటాన్ని జనసంఘ్ ఎం పి శ్రీ సుబ్రహ్మణ్యంస్వామి విమర్శించారు

ప్రస్తుత పారిశ్రామిక విధానాన్నిపూర్తిగా సవరించవలసిన అవసరం ఎంతైనా వున్నదని కాంగ్రెసు సభ్యుడు శ్రీ హెచ్ డి మాలవ్యా అన్నారు

ప్రయోగశాల పరిశ్రమల విస్తరణకు దేశాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్న వారిని నియమించాలని అన్నారు

గత మూడు నాలుగు సంవత్సరాలుగా నష్టపోతున్న పరిస్థితిని మైన విధానాలవల్ల ఉత్పత్తి తగ్గిందని కాంగ్రెసు సభ్యులు శ్రీ కుదక్కర్ అన్నారు

బడా వ్యాపారస్తులు, పరిశ్రమదారులు ప్రభుత్వం పారిశ్రామిక లైసెన్సింగ్ విధానాన్ని రూపొందిస్తున్నదని మా రిపబ్లిక్ సభ్యులు శ్రీ విరేన్ షెహ్రా అన్నారు.

రైల్వేమంత్రిత్వశాఖ ప్రతినిధి బెదిరింపు

న్యూఢిల్లీ ఏప్రిల్ 23

దేశరక్షణ నిధులనుండి క్రింద రైల్వేలలో పనిచేసేవారి జీతాలు చెల్లించడం వల్ల రైల్వే మంత్రులాలకు ఇచ్చిన పనిచేసే ఎలా శక్తిగలిగిన రైల్వే మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పుకున్నారు

రైల్వేలలో పనిచేసేవారు జారీచేయబడిన ఉత్తర్వులు 1974 మే నెల 20 కంటే ముందు వెనుకకు ఉత్తర్వులను పుల్లంపించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయని అయన బెదరించారు

నిన్న డిప్యూటీ రైల్వేమంత్రితో చర్చలు జరిపిన రైల్వేయూనియన్ల నాయకులు ఈ నెల 27 వ తేదీ చర్చలు జరిపేందుకు అంగీకరించారని అ ప్రతినిధి చెప్పారు.

మందుల పరిశ్రమపై ఉన్నతాధికార కమిటీ

కల్తీదార్లను కఠినంగా శిక్షించాలని రాజ్యసభలో సభ్యుల డిమాండ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

మొత్తం మందుల పరిశ్రమపై పరిశీలనకు ఉన్నతాధికార కమిటీ ఏర్పాటు చేయాలని నేడు రాజ్యసభలో పలువురు సభ్యులు డిమాండ్ చేశారు

ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న కల్తీదారులను తీవ్రంగా శిక్షించాలని డిమాండ్ చేశారు

ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కరణ్ సింగ్ సభ్యుల డిమాండుకు సమాధానం చెప్పుతూ యీ మందుల పరిశ్రమ పరిశీలించడానికి ఒక అధికారుల కమిటీని ఏర్పాటు చేసిందని అన్నారు

ఈ కమిటీలో పార్లమెంటు సభ్యులుకూడా వున్నారని అన్నారు అయితే మరో కమిటీ

(మిగతా 3 వ పేజీలో)

విశాలాంధ్ర

1974 ఏప్రిల్ 24 బుధవారం

వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్యతకు తోడ్పడే మే 3 నిరసన కార్యాచరణ ప్రాధాన్యం

భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు వివరణ

(విశాలాంధ్ర విలేకరి)

కలకత్తా ఏప్రిల్ 23

మే 3 వ తేదీన అఖిలభారత నిరసన కార్యాచరణను విజయవంతం చెయ్యడం కోసం కృషి చెయ్యవలసిందిగా అన్ని రాష్ట్రాలు, పార్టీలకు భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు నేడు ఒక పత్రికా ప్రకటనలో పిలుపునిచ్చారు.

ఇటీవలఢిల్లీలో జరిగిన వామపక్ష పార్టీల సమావేశానికి హాజరయిన, ఆ సమావేశం ఆమోదించిన తీర్మానానికి మరొక రూపం నేడు ఇవ్వడం జరిగింది. అన్నదాన కిసాన్ పరిషత్ లో జరిగిన ప్రధాన కార్యదర్శుల సమావేశంలో పాల్గొన్న వామపక్ష పార్టీల ప్రతినిధులు ఈ తీర్మానాన్ని ఆమోదించారు. ఆ తీర్మానం ప్రకారం ఆ సమావేశంలో పాల్గొన్న వామపక్ష పార్టీలు ప్రజాతంత్ర శక్తులు అవిశ్వాస తీర్మానాన్ని ఓడించి, మన దేశంలో ప్రజాస్వామ్యాన్ని అభివృద్ధి కృషి చేయగల్గిన ప్రజాతంత్ర పార్టీలు ఐక్యమవాల్సిన అవసరాన్ని గుర్తించి మేం తెలియజేశాం. రైతాంగ సమస్యలు, వేతనాల పెంపుదల లాంటి అంశాలపై పోరాటాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో ఐక్యతను పెంచడం సాధ్యమని మేం అభిప్రాయపడ్డాం. ఈ దేశాలలో పైవేటు పెట్టుబడి, తద్వారా జరిగిన హెచ్చు లాభాలు ఆర్జించే పరిశ్రమలపై కేంద్రీకరించి దేశ సమగ్ర ఆర్థికాభివృద్ధిని వక్రీకరించుకుంటే కేవలం లాభపట్టేవి దీనికి కారణం ప్రభుత్వ రంగం పెంచబడిఅలా కాకదీర్ఘ కాలిక ప్రయోజనాలను దృష్టిలోఉంచుకుని, పారిశ్రామికీకరణకు కావలసిన పునాదిని నిర్మించుతుంది. స్వతంత్ర పెట్టుబడి దారీ సంస్థలలో పురోగమిస్తున్న భారత దేశంలో ప్రభుత్వ రంగం నిస్సందేహంగా అభివృద్ధికరపాత్ర నిర్వహిస్తున్నదనేది నిర్వివాదం. పోతపోస్తు దేశాలు నిస్వార్థ సహాయంవల్లనూ, మారిన ప్రపంచ పరిస్థితులలో సామ్రాజ్యవాదులు స్వీతం మరో గత్యంతరం లేక అయిష్టంతోనైనా ముందుకు వచ్చినందున ప్రభుత్వరంగంలో ఉక్కు, పరిశ్రమలు, యంత్ర పరికరాల ఫ్యాక్టరీలులాంటి కీలక పరిశ్రమల నిర్మాణం జరిగింది. వీటితోపాటు సర్వీసింగ్ పరిశ్రమలు కూడా ప్రభుత్వరంగంలో ఉన్నాయి. కేవలం ఉద్యోగావకాశాల కల్పనేకాక, సామ్రాజ్యవాదులపై ఆధారపడుతుండాడూ దేశీయ గుత్త పెట్టుబడులను కొంతవరకు నిరోధించేందుకు కూడ ప్రభుత్వరంగం వినియోగపడగలదు.

కనుకనే ప్రభుత్వరంగాన్ని విచ్ఛిన్నం చేయాలనేకుట్రతో అటు సామ్రాజ్యవాదులు, ఇటు దేశీయ గుత్తపెట్టుబడిదారులు భగ్నప్రయత్నులై ప్రభుత్వరంగంలోని బురాక్రట్ల సహాయంతో ఉత్పత్తిని కుంటుపరచడం, కార్మికులపట్ల అహంకారధోరణితో ప్రవర్తించి కార్మిక-యాజమాన్య సంబంధాలను దెబ్బకొట్టటం, ప్రయివేటురంగంలాభాలకు, ప్రయోజనాలకు, ప్రభుత్వరంగాన్ని వినియోగించడం, ప్రభుత్వరంగంలో నష్టాలుచూపి దానిని అప్రతిష్ట పాల్చేయడం ఒకవిధానంగా అనుసరిస్తున్నారు.

భారీ ఇంజనీరింగ్ కార్పొరేషన్ లో జనరల్ మేనేజరుగా మేజర్ జనరల్ హర్బిందర్ సింగ్ ప్రదర్శించిన నిరంకుశ ధోరణి హిందూస్థాన్ స్టీల్ లో డైరెక్టరుగా నియమించబడిన బిల్ మోరియా కార్మిక వ్యతిరేక, గుత్తాధిపతుల అనుకూల ధోరణి అలాగేదుర్గాపూర్ లాంటి పరిశ్రమలలో బురాక్రట్ల విచ్ఛిన్నకర వైఖరులవల్లనే ప్రధానంగా ఇంతకాలం ప్రభుత్వరంగ పరిశ్రమలు లాభాలు చూపించలేకపోయాయి. యాజమాన్యంలో కార్మికుల పాత్ర ఉన్న పరిశ్రమలలో ఎక్కువ లాభాలు రావటం గమనార్హం. కనుకనే ఎ ఐ టి యు సి లాంటి కార్మిక సంస్థలు ప్రజాతంత్ర వాదులు మొదటినుండి ఒక్క విషయాన్ని స్పష్టీకరించుతున్నారు. ప్రభుత్వ రంగం పరిశ్రమల మేనేజర్లుగా ఐ ఎ ఎస్ లాంటి వారికో, రిటైర్డ్ సైనికాధికారులనో లేక గుత్తాధిపతుల పరిశ్రమలలో పనిచేసిన టెక్నిక్రాట్లనో కాక, ప్రభుత్వ రంగంలో విశ్వాసం ఉండే శక్తిసామర్థ్యాలు కల్గిన నిపుణులను- మేనేజర్లుగా, నిర్వాహణాధికార్లుగా నియమిస్తే ప్రభుత్వరంగ పరిశ్రమలు లాభాలు చూపించగలవని ప్రతి సందర్భంలోను నొక్కి చెప్పుతున్నారు. యాజమాన్యంలో కార్మికుల పాత్రను పెంచటం, కార్మికులకు వలసిన సౌకర్యాలు కల్పించటం ద్వారా కార్మికోత్పాదకశక్తి పెరగగలదు.

ప్రభుత్వరంగ మేనేజ్‌మెంటును ప్రజాస్వామ్యకీకరణ చేయటంద్వారా మరింత లాభాలను ఆర్జించవచ్చును. మందులు, జౌళిలాంటి వినిమయ పరిశ్రమలనుసైతం జాతీయంచేసి ప్రభుత్వరంగాన్ని విస్తరింపచేయటం నేటి జాతీయావసరం. క్రితం సంవత్సరం ప్రభుత్వం స్వాధీన పరచుకున్న జౌళిపరిశ్రమలు మూతపడనవి. ఈ సంవత్సరం లాభాలు చూపించిన విషయం పెట్టుబడిదారులుసైతం కాదనలేని వాస్తవం.

"ఘురానా పెద్దలచే భూ ఆక్రమణ" లోక్‌సభలో తిరిగి ప్రస్తావన

న్యూఢిల్లీ ఏప్రిల్ 23

రాజధానిలో "ఘురానా పెద్దలు సాగించిన భూ ఆక్రమణ" "అంధకారాం" నేడు లోక్‌సభలో తిరిగి ప్రస్తావనకు వచ్చింది.

జనసంఘ్ నాయకుడు శ్రీ వాజపాయి ఈ సమస్యను లేవనెత్తుతూ కుంభకోణానికి సంబంధించిన వాస్తవాలు ప్రభుత్వం దాచిపెట్టిన్నదని ఆన్నాడు. కుంభకోణంపై విచారణ జరిపించాలని అన్నాడు.

శ్రీ వాజపాయి ఆరోపణలను శ్రీ ఓం మెహతా ఖండించారు. ప్రస్తుతం ఈ సమస్య కోర్టు ముందున్నదన్నారు. ఏ వ్యక్తిపై గాని దర్యాప్తు తీసుకోవలసిన అవసరం లేదని అన్నారు.

ఈ సమయంపై సభలో అల్లరి జరగగా అటు కాంగ్రెసు సభ్యులు, ప్రతిపక్షసభ్యులు తమాండ్ చేశారు.

సభ్యుల డిమాండ్‌ను మంత్రి ఆంగీకరిస్తూ మొత్తం సమస్య కోర్టు ముందు వున్నందున ఎలాంటి చర్చ అయినా [illegible] కోర్టు నిర్ణయానికి [illegible] అన్నారు.

(వరర్నుకులు సెంటరు కాలనీలోని ఒక [illegible] నాయకులపై ఒక తుర్కలు [illegible] ఉపయోగించి [illegible] ప్రయత్నించారని ఆయన అన్నారు.

(వరర్నుకులు సెంటరు కాలనీలోని ఒక [illegible] ఆక్రమణలు [illegible] ప్రభుత్వం [illegible] ఆక్రమణలు [illegible] ఆక్రమణలు [illegible] ఆక్రమణలు

పారిశ్రామిక సంబంధాలపై తాతా మహోపదేశాలు!

మద్రాసు, ఏప్రిల్ 24

పారిశ్రామిక వివాదాలలో మంత్రుల జోక్యం, శాస్త్రీయ, మధ్యవర్తిత్వ నిర్ణయాల వివారింపబడానికి ఉన్నతాధికార పారిశ్రామిక సంబంధాల కమిషన్‌ను ఏర్పాటు చేయాలని భారత యజమానుల సమాఖ్య అధ్యక్షులు శ్రీ నావల్ హెచ్. తాతా నేడు మాచింపారు.

సమాఖ్య 41వ వార్షిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వున్న మధ్యవర్తిత్వ పద్ధతికి ప్రత్యామ్నాయాన్ని అమలు పరిచేదిగా ప్రస్తుతం నెలకొనివున్న పారిశ్రామిక అశాంతిని తొలగించడం సాధ్యమని అన్నారు.

ఆస్ట్రేలియాలో మాదిరిగా, పారిశ్రామిక సంబంధాల కమిషన్‌ను ఏర్పాటు చేయాలని జాతీయ లేబర్ కమిషన్ సిఫారసు చేసిందని అన్నాడు.

త్రైపాక్షిక సమావేశంలో అంగీకరించిన కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు యీ సిఫారసును అమలు సంచడంలేదని అన్నాడు

పారిశ్రామిక వివాదాలలో మంత్రుల జోక్యంపట్ల ఆయన "ఆందోళన" "వెల్లడించారు, ఇటీవల జరిగిన కలకత్తా జూట్-సామ్రాజ్యవాదులకువిధేయులవుతున్నాయి" అని పొసమరోన్ చెప్పినప్పుడు తాతా యాయారి తన అనుమానాలకిడితో సభనుంచి వెళ్ళిపోయారు.

కాశ్మీర్ పాలెస్ ఆఫ్ కాంగ్రెస్ వెలువల రాయారి లియూనీ చువాన్‌ను విలేకరులు ప్రశ్నించగా బాహాటంగా కొన్నాడు చెప్పేందుకు ఆయన నిరాకరించాడు

మాస్కోలో లెనిన్ జయంత్యుత్సవం

మాస్కో, ఏప్రిల్ 22

సోవియట్ యూనియన్ స్థాపకులు లెనిన్ 104 వ జయంతి సందర్భంగా నేడు క్రెమ్లిన్‌లో పెద్దసభ జరిగింది.

లెనిన్ చిత్రంతో అలంకరించబడిన వేదికపై కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నేవ్, రాజ్యాధినేత పోడ్గోర్నీ ప్రధాని కోసిగిన్ తదితర అత్యున్నతపార్టీ ప్రభుత్వాధికారులున్నారు.

"లెనిన్ వేసినపాదాలలో కమ్యూనిజాన్ని పు" అన్న అంశంపై పొలిట్‌బ్యూరో ప్రత్యామ్నాయ నయ్యుడు రోనల్‌పొసమరోన్ 1గంట పేపు ప్రసంగించాడు

చైనా రాయబారి వాకౌట్

చైనా నాయకత్వం ప్రమాదకర విధానాలు "శాంతియుత సహజీవనానికి వ్యతిరేకంగా కేంద్రీకరించబడ్డాయి. అని పొసమరోన్ చెప్పినప్పుడు చైనా రాయారి తన అసహనాలకిడితో సభనుంచి వెళ్ళిపోయారు.

కాశ్మీర్ పాలెస్ ఆఫ్ కాంగ్రెస్ వెలువల రాయారి లియూనీ చువాన్‌ను విలేకరులు ప్రశ్నించగా బాహాటంగా కొన్నాడు చెప్పేందుకు ఆయన నిరాకరించాడు

జాతీయ ప్రభుత్వం: ప్రధాని తిరస్కృతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

దేశం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం కేంద్రంలో జాతీయ ప్రభుత్వం ఏర్పాటు కావాలి ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ చెప్పారు.

అర్హులిజం డిప్లొమాకోర్సు విద్యార్థులు ప్రశ్నలకు సమాధానమిస్తూ ప్రభుత్వ మనే దానికి నిర్దిష్టమైన విధానమంటూ వుండాలన్నారు. విధాన సమన్వయ ప్రయత్నాలకు వివిధ రాజకీయ పార్టీల మధ్య ప్రాయోజనాలు ఒకే పార్టీకి మరొక పార్టీకిమధ్య తేడాలు తెలియ చేస్తాయన్నారు.

ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంక్షోభంపై ప్రతిపక్షపార్టీల సహకారాన్ని పొందేందుకు ప్రయత్నిస్తున్న దన్నారు.

ఆర్థిక పరిస్థితిని ప్రస్తావిస్తూ అంతర్జాతీయ ద్రవ్య సంక్షోభం. ఇందనపై సంక్షోభాల వల్ల సమస్యలు మరింత క్లిష్టతరమయ్యాయని అన్నారు.

మన దేశం పూర్తిగా వెనుకబడిన దేశం అయివున్నప్పటికీ యీ సంక్షోభాలవల్ల దేశం దెబ్బతినివుండేదికాదు.

ప్రస్తుత ఆర్థిక సంక్షోభం ప్రభుత్వ "గరీబీ హటావో" కార్యక్రమాన్ని దెబ్బ తీసిందని అన్నారు.

ఎన్నికలలో అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు పోటీ చేస్తున్నందున ఎన్నికల వ్యయాన్ని ప్రభుత్వం భరించడం అసాధ్యమని అన్నారు. పార్టీ అన్నీ కలసి ఈ సమస్యను పరిష్కరించవలసి వుందని అన్నారు.

హిందూమహాసముద్రంలోని దేశాలు కలుసుకుని ఎదుర్కొనేందుకు సైనిక కూటమి ఏర్పరచాలని భారతదేశం భావిస్తున్నదా అని ప్రశ్నించగా సైనిక కూటమి భారతదేశం వ్యతిరేకిస్తున్నదనిఅన్నారు.

లిబియాపట్ల ఈజిప్ట్ అగ్రహావేశాలు

కైరో, ఏప్రిల్ 22

లిబియా, సిరియా పార్లమెంటు సభ్యులతో సమావేశాలకై లిబియా వెళ్ళేందుకు ఈజిప్ట్ పార్లమెంటు సభ్యులు నిరాకరించారని అల్‌అహ్రామ్ వత్రిక తెలిపింది.

అయితే ఈ నిరాకరణకు కారణం వెల్లడించలేదు.

అయితే విన్న కైరోలోని సైనిక పాంకే తిర అకాడమీపద్ద ముందగుల దాడిలో లిబియా హస్తానికి విరమణగా ఈ పని చేశారని పరిశీలకులు నమ్మకం. ఆ దాడికి సంబంధించిన వార్తలను అధికార్లు విన్న ప్రచురించలేదు. 140 మంది సభ్యులున్న ఆ ముందగుల సంస్థలో 50 మంది అరెస్టయినట్లు తొలిదార్లలు తెలిపాయి

కొన్ని అరబ్ దేశాల ప్రభుత్వాలనుతాము మారు చేసేందుకు పదునగా రాజకీయ హత్యలు జాగిందాలని వారు సరకం చేసినట్లు పట్టుబడినవారు వెల్లడించినట్లు కైరో వత్రికలు అన్నాయి.

లిబియాపై తీవ్ర విమర్శ

దాని దోపిడీ దార్లను విమర్శిస్తూ కేవలం కొంతమంది నిరక్షరాస్యులోర్చి తమ లోపలా అనూ తాత్విక చింతనలనూ రుద్దితే ఈజిప్టు ప్రజలు ఒప్పుకుంటారనుకోను అని అరిఅత్రం సంపాదకుడు అలి అమీన్ రాశాడు. "ఎవరేవి చిన్నాలూ, బ్రహ్మాండమైన సంపదల దాటున ఉన్నవారే అ దారిదోపిడీగాళ్ళ ముందు ఈజిప్టు మోకాలు వంచనుకో లేదు...తమ భద్రతకూ. [illegible] ముప్పు తెచ్చిపెడితే ఈ[illegible] ప్రజలు [illegible] కిమ్మనక ఉండలేరు అని [illegible]

వలన రు. 20.61 కోట్ల లోటు వింతవిధంగా గలదని తేలింది.

ప్రస్తుత దార్లను 25 శాతం పెంచి నట్లయితే యీ లోటు భర్తీఅయి రు. 5 లక్షల అదనపు ఆదాయం కలిగినట్లవుతుందని కార్పొరేషన్ అంచనాలు తెలుపుతున్నాయి.

ఉపఎన్నికలపై ఆంధ్రప్రభ తప్పుడు వార్తలకు ఖండన

విజయవాడ, ఏప్రిల్ 21

అగ్గయ్యపేట, వుయ్యూరు నియోజక వర్గాలలో ఒకవంతిక పరంగా కాంగ్రెసు అభ్యర్థులను కమ్యూనిస్టుపార్టీ బలపరుస్తున్నట్లు ఆంధ్రప్రభ ఈ రోజు ప్రచురించిన వార్త "పూర్తిగా అబద్ధం కల్పితం" అని జిల్లాకమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ జె. ఎమ్. ఆర్. అంజనేయశాస్త్రి నేడిక్కడ అండించారు.

"అగ్గయ్యపేటలో కాంగ్రెస్ అభ్యర్థి మీంధారిజీ. ప్రజాతంత్ర సాంప్రదాయాలు లేని వ్యక్తి అబ్బుయయినాలాలు అనలేపోయ్యాం. సామాన్య ప్రజలకు అందుబాటులో లేని వ్యక్తి అలాంటి వ్యక్తికి కమ్యూనిస్టుపార్టీ బలపరిచే సమస్యేలేదు" అని ఆయన స్పష్టం చేశారు. పైగా కాంగ్రెస్‌నుబలపరచాలని "త్రిపాంతి మూవిట్ నిర్ణయించిందనడం పూర్తిగా అబద్ధకల్పన" అని చెప్పారు.

"వుయ్యూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగానున్న, పేరోకఅభ్యర్థిగానున్న కమ్యూనిస్టుపార్టీ బలపరచడంలేదు. కమ్యూనిస్టు పార్టీ వైఖరి గురించి లోగడ ప్రకటించాం.

కమ్యూనిస్టుపార్టీ ఏ దశలో కూడా ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ రంగారావును బలపరచలేదు. మొదట్లో రంగారావు బలపరచడానికి ఒప్పుకున్న కాంగ్రెస్‌కు ఇచ్చిన ఒప్పందం పరిణంగా మద్దతును ఉపసంహరించుకుంటని ఆంధ్రప్రభ ప్రకటించిన వార్త పూర్తి అబద్ధం. ఇలాంటి అబద్ధపు వార్తలు ప్రకటించడం గర్హనీయం."

"ఈ రెండు నియోజక వర్గాలలో మాకు అమోఘయోగ్యమైన అభ్యర్థులు లేనందున ఏ అభ్యర్థిని బలపరచకూడదని కమ్యూనిస్టు పార్టీ నిర్ణయించింది. ఇప్పటికీకూడా అదే మా విధానమని తెలియజేస్తున్నాను"

ఆభరణాలు, రత్నాలు ఎగుమతి

బొంబాయి, ఏప్రిల్ 24

1973 ఫిబ్రవరిలో రత్నాలు, ఆభరణాలు రు. 522.11 విలువ చేసేవి ఎగుమతి అయ్యాయి. 1974 ఫిబ్రవరిలో రు. 627.26 లక్షలు ఖరీదు చేసే వి ఎగుమతి అయ్యాయి. అంటే ఇది గత సంవత్సరపు ఫిబ్రవరినెలలో ఎగుమతి అయినదాని కన్నా 20 శాతం ఎక్కువ

రత్నాలు, ఆభరణాల కన్నా వజ్రాలు ఎగుమతి ఎక్కువగా జరుగుతున్న 1974 ఫిబ్రవరిలో యిది రు. 538.36 లక్షల విలువ గలవి ఎగుమతిఅయ్యాయి. గత సంవత్సరం ఇదే నెలలో రు. 431.09 లక్షల విలువగలవి ఎగుమతిఅయ్యాయి.

1974 ఫిబ్రవరిలో జరిగిన ఎగుమతులలో హాంకాంగ్ రు. 180 89 లక్షలు, అమెరికా రు. 112 57 లక్షలు, బెల్జియం రు. 75.70 లక్షలు, జపాన్ రు. 56 11 లక్షలు, పశ్చిమ జర్మనీ రు. 49.25 లక్షల విలువగల రత్నాలు ఆభరణాలు కొన్నాయి.

1973-74 సంవత్సరానికి రత్నాలు, ఆభరణాల ఎగుమతిలక్ష్యం రు. 100 కోట్లుగా నిర్ణయించడంజరిగింది. అయితే 11 నెలల్లోనే రు 91 కోట్ల మేరకు ఎగుమతి జరిగింది. వీటి తయారీకి అవసరమైన ముడి సరుకులపై విధించబడుతున్న పన్నులు భారం కొంగించినట్లో ఎగుమతులను యింకా పెంచే అవకాశాలున్నాయని రత్నాలు, ఆభరణాల ఎగుమతి అభివృద్ధిసమితి భావిస్తున్నది.

హర్తాళ్ పిలుపు

(1 వ పేజీ తరువాయి)

మదీర్ఘ తర్వాత రాష్ట్ర మార్క్సిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ మోటూరి హనుమంతరావు సమాధాన మిచ్చారు.

శ్రీ మోటూరి వివరణ

"నిర్దాంతాలు మీద తిన్నాతిప్రాయాలు న్నప్పటికీ తక్షణ సమస్యలపై కనీసకార్యక్రమం ప్రాతిపదికగా ఐక్యకార్యాచరణకు అత్యంత ప్రాధాన్యత నిస్తారని. పోరాటవర్గాల అవసర విధానకు ఐక్యకార్యాచరణే మార్గం ఈ తీర్మానంలో వ్యక్తంచేసిన అభిప్రాయాలతో ఏకీభవించే శక్తులూ, పార్టీలూ రాష్ట్రంలో యింకా కొన్ని ఉన్నాయి. వాటందరికీ మా ఆహ్వానం. అభివృద్ధి నిరోధకులపై జరిపే పోరాటం, ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టడానికి సాగే పోరాటంలో అంతర్భాగమే జాతీయ స్థాయిలో జాతీయ పార్టీలు అనేదానికి ఎత్తాలని పోరాటం లోని

ఏప్రిల్ 25న ప్రజాస్వామ్య పరిరక్షణ దినం

బీహార్ కమ్యూనిస్టు సమితి పిలుపు

పాట్నా, ఏప్రిల్ 22

అక్రమవిద్యార్థులకూ బ్లాక్‌మార్కెటింగుకూ మితరాలని ఎత్తుడకు వ్యతిరేకంగా ఈనెల 25న రాష్ట్రవ్యాప్తంగా బీహార్ కమ్యూనిస్టు సమితి ప్రజాస్వామ్య పరిరక్షణ దినాన్ని పాటించాలని నిర్ణయించింది.

ఇదిరోజున రైతులు వ్యవసాయ కార్మికులు చిన్న దుకాణాదారులు వినియోగదారులు సహకారంతో అక్రమ విద్యార్థి వెలికితీత ఉద్యమాన్ని ప్రారంభించాలని కూడా పిలుపునిచ్చింది.

రాష్ట్ర కమ్యూనిస్టు సమితి ఈనెల 17 మండి 14వరకు ఔరంగాబాద్ సమావేశమై భారత సంపన్న సమితి ముఖ్యులు పాల్గొంటారు ఆందోళన నూతన వ్యూహాన్ని, బీహార్ శాసనసభ రద్దుకు ఆందోళన జరపాలని అది చేసిన తీర్మానాన్ని ఎలుగెత్తింది.

బీహార్ శాసనసభను రద్దు చేయాలని భారత సంపన్న సమితి చేసిన డిమాండును కమ్యూనిస్టు సమితి గట్టిగా వ్యతిరేకించింది. ఈ డిమాండుకు సర్వోదయ నాయకులు జయప్రకాష్ నారాయణ ఆశీర్వదనాలు వున్నవిషయం అందరికి తెలిసిందే.

ఈ డిమాండ్‌ను జనసంఘ్ ఎస్ ఎస్ పి యితర అభివృద్ధి విరోధక గ్రూపులు బలపరిచాయి రాష్ట్ర శాసనసభ రద్దుకు విస్తృతంగా ఆందోళనను రగల్చటానికి అది తెగింది ప్రయత్నం చేస్తున్నాయి.

ఈ దుష్ట చర్యను వ్యతిరేకిస్తూ కమ్యూనిస్టు సమితి ఈ విధంగా చెప్పింది ధరలను తగ్గించటానికిగానీ, విద్యార్థుల యితర డిమాండ్లతోగానీ మరే యితర వర్గానికి చెందిన ప్రజల డిమాండ్లతోగానీ అసెంబ్లీ రద్దు డిమాండ్‌కు సంబంధంలేదు ఇది వాస్తవంగా దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని విచ్ఛిన్నం చేయదల చిన అవిముక్త నిరోధక చీకటి శక్తుల డిమాండు మాత్రమే

బరితెగించిన ప్రయత్నం

అసెంబ్లీ రద్దును బరితెగించి ప్రయత్నం చేస్తున్న అభివృద్ధి నిరోధక శక్తులను ప్రస్తుత మిస్తూ శాసనసభ నిర్వహణను అసాధ్యం చేయడంద్వారా కొన్ని పార్టీలు అసాధారణ ప్రయత్నమూ శాసనసభ్యులే బలవంతంగా రాజీనామా చేయించటానికి అనుసరించేదుష్ట ప్రయత్నాలను, అసెంబ్లీ నిరర్థకం చేయించటానికి నడుపుకున్న ఆందోళనను ప్రజలు గమనిస్తున్నారని కమ్యూనిస్టు సమితి తెలిపింది పార్లమెంటరీయేతర ఎత్తుగడల్ద్వారా అధికారాన్ని కైవసం చేసుకునే వైఖరిని కొన్ని మితవాదపార్టీలు నగ్నంగా ప్రదర్శిస్తున్నాయి.

ప్రజలలోని ప్రస్తుత అసంతృప్తిని పార్టీ రాజకీయ ప్రజాస్వామ్యంనిలగా మళ్ళించాలని రాజకీయ పార్టీల అభ్యర్థులను ఎన్నికలద్వారా కాకుండా ప్రజలే తమ అభ్యర్థులను నేరుగా నియమించాలని ఇటీవల జయప్రకాశ్ నారాయణ ఆయన అనుచరులు చేసిన ప్రకటనవల్ల రాజకీయపార్టీలను పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయటానికి ప్రస్తుతం నడుపబడుతున్న విద్యార్థి" ఉద్యమాలు ఉద్దేశాలేమిటో రుజువు అవుతున్నవి

ప్రస్తుత ఆందోళనలోని అభివృద్ధి నిరోధక దుష్ట ప్రయత్నాలవల్ల జాగరూకతతో వ్యవహరించాలని కమ్యూనిస్టు సమితి ప్రజలను హెచ్చరించింది

"అగస్టులో జరుగనున్న రాష్ట్రపతి ఎన్నికల్లో అభివృద్ధి నిరోధక అభ్యర్థికి యితోధిక ఆదరకాలు కల్పించడంకోసం పాడ్యమైనను శాసనసభలను రద్దు చేయించాలని వెనుక, ఆనంద్‌మార్గ్ ఆర్ ఎస్ ఎస్. జనసంఘ్ గూండాలు నెల్లూరులో సాగించిన లూటీలముందు ఆ కమ విద్యార్థుల అక్రమ లాభాపేక్షలను కొనుగొనకపోవడంవల్ల ప్రజలందరికి ఎరుకకి అయిన అనీతిగల అసమర్థులైన ప్రభుత్వం పూర్తిగా స్తంభించిపోయి నిరంతర కొట్లాటలు జరపడం, దంచడం, గాయపరచడం మళ్ళించుకోవడం ఎన్నులలో వెళ్ళి షాపులు నిజాం నగర్ హాలు పత్రికా కార్యాలయాలు దహనాలకు లూటీలకు పూనుకొన్నవారు యస్ యస్ ఆనంద్‌మార్గ్ గూండాలను నిరాటంకంగా తిరుగనివ్వడం ఇవన్నీ ప్రభుత్వ అసమర్థతను విదర్శనం"

మార్చి 18 న జరిగిన దహనకాండకు సెర్చ్‌లైట్ సంపాదకుడు దృష్టిలో బహుశా యిది అరుదనకాక పోవచ్చు కాని ఈ ఘోరమైన విధ్వంసం కాండను విన్నవారలుగా కీర్తించిన పార్టీలు మరియు నాయకులను గురించి ఆ పత్రికా సంపాదకుడు ఏమంటాడు

మార్చి 17న సెర్చ్‌లైట్ కార్యాలయంపై దాడి విషయం దురదృష్టకరమైన ఘటనకు సంబంధించి కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థినాయకులు శ్రీ కంఠుకరన్ శ్రీ వాత్సవ నిందారాన్ని వ్యక్తం చేశారు"

భారత కమ్యూనిస్టు పార్టీని దూషించటానికి శ్రీ రావ్ ఈ క్రింది కారణాలను పాకు చేసుకున్నారు భారతకమ్యూనిస్టుపార్టీ తన్నలను సెర్చ్‌లైట్ అండిస్తూ వచ్చింది అందువల్ల సెర్చ్‌లైట్‌ను కమ్యూనిస్టుపార్టీయే విమర్శ పెట్టవుండవచ్చు: ఇంకో ఆర్ యస్ యస్ ఆనంద మార్గం హస్తంలేదు ఎందుచేతనగా సెర్చ్‌లైట్ వారిని విమర్శించలేదు సెర్చ్‌లైట్ సంపాదకుని లాంటి ఎర్రి కమ్యూనిస్టు వ్యతిరేకులు కమ్యూనిస్టుపార్టికి వ్యతిరేకంగా ప్రారంభించిన పరికొత్త దుష్ట విష్ప్రచారం ఇది

వార్తా పత్రికల విచారణ కమిటీ చట్టబద్ధమైనదే

కలకత్తా హైకోర్టు తీర్పు

కలకత్తా ఏప్రిల్ 22

వార్తా పత్రికల ఆర్థిక వివరాలను తెలుసుకునేందుకు నియమించిన కమిటీ "చట్టబద్ధమైనదే చెల్లుబడిఅవుతుంది అని కలకత్తా హైకోర్టు న్యాయమూర్తి యం.యం దత్తా నేడు తీర్పు చెప్పారు

స్టేట్‌మన్ పత్రిక తరపున దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై తీర్పు చెపుతూ ప్రభుత్వం దురుద్దేశంతో లేక పెద్ద పత్రికల పట్ల లేక పిటిషనర్ల పట్ల కక్షతో వ్యవహరించలేదని న్యాయమూర్తి చెప్పారు ప్రజా సొమ్ముతో దృష్ట్యా నిర్దిష్టమైన అంశంపై విచారణ జరిపి ఉద్దేశంతో కమిటీని నియమించినట్లు న్యాయమూర్తి చెప్పారు

అయితే విచారణ దృష్ట్యా విచారణ కమిషనర్లు వస్తువులు ప్రాపర్టీలను విచారణ కమిటీకి కూడా కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ సరైనది కాదని న్యాయమూర్తి చెప్పారు కోర్టు ఆదేశించిన ప్రకారం నోటిఫికేషన్‌ను సవరించే వరకు విచారణ కమిటీ ఎటీషనర్లకు వంపిన ప్రశ్నావళిపై చర్యలు తీసుకోరాదని కోర్టు పేర్కొన్నది

మరట్వాడాలో రైళ్ళ బంద్

బొరంగాబాద్, ఏప్రిల్ 22

పూర్తిగా అంగీకరించిన మరట్వాడా రైలు బంద్ ఎంతగానో అనేకచోట్ల రైళ్ళను అందోళనకారులు నిలుపుచేశారు

బొరంగాబాద్ జాల్నా లాటూరు, పైఠాన్ స్టేషనవద్ద పట్టాలపైకూర్చుని రైళ్ళరాక పోకలను పూర్తిగా కాని లేక పాక్షికంగాని నిలుపు చేయటంజరిగింది

బొరంగాబాద్ పట్టణంలో కర్ఫ్యూను యారోజు రెండువేల గుండులు వదలించి తిరిగి విడిచారు.

న్యాయ విచారణ

పోలీసు కాల్పులపై న్యాయవిచారణ జరిపించాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిందని హోం వ్యవహారాల మంత్రి శ్రీ కె సి పాంత్ ప్రకటించారు

పశ్చిమజర్మనీ, ఈజిప్ ఉమ్మడి కమిషన్

కైరో ఏ ఎల్ 21

ఆర్థిక సాంస్కృతిక పారిశ్రామిక రాజకీయ పరిశీలనలను పెంపొందించుకొనేందుకు దీర్ఘకాల ప్రణాళికలో ఉమ్మడి కమిషన్‌ను ఏర్పాటు చేయవలసినదిగా ఈజిప్టు, పశ్చిమ జర్మనీలు అంగీకరించాయని అధ్యక్షులు సాదాత్ పత్రికా తెలిపారు

పశ్చిమ జర్మనీ రాష్ట్రపతి విల్లీబ్రాంట్‌తో తర్వాత సంప్రదింపులో పై విధంగా అంగీకారానికి వచ్చినట్లు అయన తెలిపారు కమిషన్ త్వరలో సమావేశమై ప్రారంభిస్తుందని అన్నారు

ప్రస్తుతం పరిస్థితులలో యూరిప్ అరబ్ సంబంధ సహకారం ఎంతో అవసరమని అన్నారు బ్రాంట్‌తో తర్వాత విస్తృతంగా స్నేహపూర్వకవాతావరణంలో జరిగాయని అన్నారు

కోవూరులో నిరవధిక నిరశన విరమణ

తహశీల్దారు హామీ దృష్ట్యా

కోవూరు ఏప్రిల్ 23

అధిక ధరలను వ్యతిరేకంగా నెల్లూరు జిల్లా కోవూరులో జూనెల 15 వ తేదీనుండి ఆమరణ నిరాహార దీక్ష పూనిన శ్రీ అహ్మద్ సాహెబ్ పురస్ గాంధీ 10 వ తేదీ పాయంత్రం కోవూరు తహశీల్దారు యిచ్చిన హామీపై దారిచ్చిన నిమ్మరసం తీసుకొని దీక్ష విరమించారు

కోవూరులో అన్ని వస్తువులపై హాకడిపోలు పెట్టేందుకు, స్థానికంగా లభ్యమయ్యే నిత్యావసర వస్తువులనుండి నేరుగా హాకడిపోలకు అందజేసేటట్లు, వారు వారుగోరు కార్డులు వంటివి ప్రారంభించే ఏర్పాట్లు చేయుటకు హామీ యిచ్చారు

సౌదైటీపేడుకొన్న బస్తాలు అక్రమంగా పేర్చబడ్డవి కార్డుపద్ధతిద్వారా పంపకం చేసేందుకు తక్కెడ సమీకరణ, ఎరువులు తదితర కంట్రోలు వస్తువులను గ్రామ అభివృద్ధి కమిటీ పూదనరమెరకు పంపకంచేయుటకు అంగీకరించారు విరాహారదీక్షను పోత్సాహిస్తూ జిల్లాపరిషత్ అధ్యక్షులు ఎంపి కమిటీని ఆహ్వానించారు విరాహారదీక్ష విరమించబడింది

తాలూకా రైతు సంఘ నాయకులు శ్రీ గునుపాటి రామచంద్రయ్య తాలూకా కమ్యూనిస్టుసమితికార్యదర్శి శ్రీ కె చంద్ర మోహన్ తదితరులు యీ సందర్భంగా నిరాహారదీక్ష శిబిరం వద్ద పదేపదే ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ నిరాహార దీక్ష చేసిన శ్రీ గాంధీని అభినందించారు

స్థానిక మార్క్సిస్టుపార్టీ నాయకులు శ్రీ కిరా పోలయ్య, కమ్యూనిస్టు అభిమాని శ్రీ కె మోహన్‌రావు తదితరులు యీ నిరాహారదీక్ష జయప్రదానికి పూర్తి తోడ్పాటు నిచ్చారు

పాతఏరువారిపల్లెలో అగ్నిప్రమాదం

కనిగిరి, ఏప్రిల్ 23

ప్రకాశంజిల్లా, కనిగిరి తాలూకా పాత ఏరువారిపల్లె గ్రామంలో ఈ నెల 18 న మధ్యాహ్నం 12½ గంటలకు అగ్నిప్రమాదం సంభవించి 50 యిళ్ళు 15 ఫుడ్ దాన్యం 4 గడ్డివాములు కాలిపోయి దాదాపు 60 వేల రూపాయలు నష్టం కలిగింది స్థానిక కమ్యూనిస్టుపార్టీ సంఘటనను జాగ్రత్తగా పరిశీలించి కృషి చేసింది

ప్రభుత్వం కనిగిరి అగ్నిమాపకశాఖ తగు సహాయం చేయవలసినదిగా తాలూకా కమ్యూనిస్టుసమితి ఒకప్రకటనలో కోరింది (వి. వి)

కానిస్టేబుల్ భార్యకు రు. 10 వేలు

ఎక్స్‌గ్రేషియా మంజూరు

హైదరాబాద్ ఏప్రిల్ 22

గుంటూరుజిల్లాకు చెందిన పేరూరపాడు పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తూ మృతిచెందిన కానిస్టేబుల్ శ్రీ పల్లారి పాడిక్యారావు భార్యకు రు 10 వేలు ఎక్స్‌గ్రేషియా పోలీస్ ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ అబ్దుల్ సలాం ఖాన్ మంజూరు చేశారు

శ్రీ పాడిక్యారావు గత డిసెంబర్‌లో డ్యూటీలో వుండగా మృతిచెందారు

ఢిల్లీ కార్పొరేషన్ నిధుల దుర్వినియోగం

లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ ఏప్రిల్ 22

ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ నిధులను ఎవరైన దుర్వినియోగం పరిచినట్లుగా తేలితే వారిపై తర్వాత తీసుకోవడానికి ప్రభుత్వం వెనకాడబోదని నేడు లోక్‌సభలో హోం వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ రాంనివాస్ మిర్ధా తెలియచేశారు

కమ్యూనిస్టుసభ్యులు శ్రీ ఎస్ యం బెనర్జీ, కాంగ్రెసు సభ్యులు శ్రీ కిషూషాహ్, శ్రీ గంగాదేవ్, మార్క్సిస్టు సభ్యులు శ్రీ సుందరయ్యలు ప్రశ్నేశ పెట్టిన పాయింటు తీర్మానానికి సమాధానం చెబుతూ కొంతమంది కార్పొరేషన్ ఉద్యోగులు కొన్ని వ్యాపార సంస్థలతో తమ్ము కైకలుపుకుని రకరకాల నిధులు సృష్టించి డబ్బును దుర్వినియోగం చేసేటట్లు కేంద్ర నేరపరిశోధక శాఖకు ఏప్రిల్ 16 వ తేదీన ఫిర్యాదు అందిందని అయన తెలిపారు

ఆ వ్యాపార సంస్థలు ఆ తరువాత పేర్లు మార్చుకొన్నాయని, ఇందుకు సంబంధించిన కేసు ఏప్రిల్ 17 తేదీన రిజిస్టర్ చేసి దర్యాప్తు జరపబడుతున్నదని అయన తెల్పారు

కార్పొరేషన్ స్థాయిలో కొంతపాలనాపరమైన కొరత వుండటమన్నది కేంద్ర నేర పరిశోధక శాఖ కనుగొన్నదని అయన తెలిపారు

కార్పొరేషన్ నిబంధనలను పిడుగుగా కొన్ని బూటకపు సంస్థలను ఈ వ్యవహారంతో సంబంధమున్నదా అన్ని శ్రీ ఎస్ యం బెనర్జీ అడిగారు

కార్పొరేషన్‌కు చెందిన 10 గోదాములు ఒక స్టోర్స్ సీజచేయబడి సామాగ్రినంతా లెక్కచూడటం జరుగుతుందని ఆ విషయాన్ని కూడా పరిశీలించడం జరుగుతుందని అయన తెలిపారు

విశ్వశాంతి విద్యానికేతన్ వార్షికోత్సవం

వీరాం ఏప్రిల్ 22

ఈ నెల 13 వ తేదీన విశ్వశాంతి విద్యానికేతన్ ప్రథమ వార్షికోత్సవం జరిగింది సభ ప్రారంభానికిముందు డా॥ గోరంట్ల సుబ్బారావు పతాకావిష్కరణ చేశారు

సభకు వీరాం మునిసిపల్ కమిషనర్ శ్రీ యస్ వి సుబ్బారావు అధ్యక్షత వహించారు పాఠశాల వ్యవస్థాపకులు శ్రీ కొండ్ర గుండు చంద్రం వార్షిక నివేదికను సమర్పించారు సభలో శ్రీ అయనుమిలి పూర్ణచంద్రరావు శ్రీ పెద్దభొట్లసుబ్బారావుయ్య ప్రసంగించారు ఉపాధ్యాయులు విద్యార్థులకు డా॥ కె సదానందరావు బహుమతులను పంచిపెట్టారు తదుపరి శ్రీ నాజర్ దళంచే పల్నాటి యుద్ధం బుర్రకథ చెప్పబడింది పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి వి. కృష్ణకుమారి వందన సమర్పణతో సభ ముగిసింది

వరంగల్‌లో నిషేధాజ్ఞలు

వరంగల్, ఏ ఎల్ 22

వరంగల్ పట్టణంలో ఈ నెల 20 నుండి నాంపల్లి జంటపాటు 144 సెక్షన్ కింద నిషేధాజ్ఞలు విధించారు

ఎరువులకుంభకోణం

రాజమహేంద్రవరం సమితిలో

నత్తెనపల్లి ఏప్రిల్ 23

గుంటూరు జిల్లా నత్తెనపల్లి తాలూకా లోని రాజమహేంద్రవరం పంచాయతీ సమితి అధ్యక్షులు కొందరు సభ్యులు డిమాండ్ స్టేటర్‌సు లోబరుచుకొని తమ యిష్టం వచ్చిన రైతుల పేర్లు ద్వారా ఈ నెలలోనే 240 యూరియా కట్టలను కాజేశారు

ప్రతిపక్ష గ్రూపుకు చెందిన 20 మంది ఈ విషయాన్ని జిల్లా కలెక్టరుకూ, పై అధికారులకు తెలియజేశారు (వి వి)

కామ్రుమోల్ మహాసభకు దాస్‌మున్షీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

కామ్రుమోల్ (లోకసభ యువ కమ్యూనిస్టు లీగ్) మహాసభకు హాజరయేందుకు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పార్లమెంటు సభ్యులయిన శ్రీ ప్రియరంజన్ దాస్ మున్షీ నేటి రాత్రి మాస్కో వెళ్ళారు

మూడు సంవత్సరాల కొకసారి జరిగే ఈ మహాసభకు ప్రతినిధిగా అయన హాజరవుతున్నారు

సర్కారు భవనాల నిర్మాణ పథకం

కర్నూలు ఏప్రిల్ 22

పక్కా బిల్డింగులు లేని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు స్థానిక ప్రజలనుండి 27 వేలు విరాళంగా వసూలుచేసి రెండు గదులుగల పక్కా భవనాన్ని నిర్మించి యివ్వాలని గత శనివారం యిక్కడ జిల్లాపరిషత్ సమావేశం నిర్ణయించింది

బిల్డింగులు వారికి అవసరమైన మిగతా మొత్తాన్ని బిల్డింగు నిధులనుండి సమకూర్చాలని నిర్ణయించింది ఈ పథకం క్రింద 1వ స్కూళ్ళను తీసుకున్నారు

జూదరులకు శిక్ష

నందిగామ, ఏప్రిల్ 23

గత నెల 21 వ నందిగామ సర్కిల్ యిన్స్పెక్టరు శ్రీ యం కె మోహనరావు ఎస్ఐలు శ్రీ గుం రామారావు తమ సిబ్బంది సహాయంతో గోల్డన్ బుదాతో కంపెనీపై దాడిచేసి పేకాట ఆడుతున్న ఆరుగురిని పట్టుకొని వారినుండి రు 1043 పా దీనం చేసుకున్నారు ముద్దాయిలకు యీ నెల 20 వ నందిగామ మెజిస్ట్రేట్ రు 700 జరిమానా విధించారు

కమ్యూనిస్టు పార్టీకి పెండ్లి కానుక

కొత్తగూడెం ఏప్రిల్ 23

కొత్తగూడెం పట్టణ ఎదార్థి సమాజ్ కార్యకర్త శ్రీ యండిగంటి ఉప్పారావు అమరజీవి వివాహం యీ నెల 1వ యిక్కడ శ్రీ పట్టికొండ రామకోటయ్య ఆధ్వర్యంలో జరిగింది ఈ సందర్భంగా కమ్యూనిస్టు పార్టీకి వదూవరులు రు 21/ కానుకగా యిచ్చారు

ఎ.ఐ.టి.టి.ఇ.యు డి.టి.ఓ. గుంటూరు బ్రాంచి ఎన్నికలు

గుంటూరు, ఏప్రిల్ 21

ఆలిండియా టెలిగ్రాఫ్ ట్రాఫిక్ ఎంప్లాయీస్ యూనియన్ కి వ తరగతి డి టి ఓ గుంటూరు బ్రాంచి జనరల్‌బాడీ సమావేశం యీనెల 14 న జరిగింది 1974 వ సంవత్సరానికి నూతన ఆఫీసు బేరర్లను ఎన్నుకున్నారు

శ్రీ ఎల్ నరసింహం అధ్యక్షులుగా శ్రీ కె యల్ నరసయ్య శ్రీ యస్ వి రత్నం ఉపాధ్యక్షులుగా, శ్రీ కె గాంధి కార్యదర్శిగా, శ్రీయుతులు వి గిరిరాజు, టి సుబ్బారావు సహాయ కార్యదర్శులుగా, శ్రీ కె రామ సుబ్బయ్య కోశాధికారిగా, శ్రీ వి త్రిదర రావు ఆర్గనైజింగ్ కార్యదర్శిగా, శ్రీ ఇ వి దేవరాయ్ సహాయ కోశాధికారిగా, మరో 9 గురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు

ఏలూరు బ్రాంచి ఎన్నికలు

ఆలిండియా టెలిగ్రాఫ్ ట్రాఫిక్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ యూనియన్ ఏలూరు బ్రాంచి జనరల్‌బాడీ సమావేశం ఈనెల 7 న ఏలూరులో శ్రీ కె నరసింహారావు అధ్యక్షతన జరిగింది

శ్రీ కె నరసింహారావు అధ్యక్షులుగానూ, శ్రీ ఎహెచ్ రామచంద్రరావు కార్యదర్శిగానూ శ్రీ డి శ్రీనివాసరావు సహాయ కార్యదర్శిగానూ శ్రీ నూర్ మొహమ్మద్ కోశాధికారిగానూ శ్రీ రజా అహ్మద్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగానూ ఎన్నికయ్యారు ఆడిటర్‌గా శ్రీ పి రామముర్తి కొనసాగేటట్లు నిర్ణయించారు

కల్తీ నేరానికి జరిమానా

విజయవాడ ఏప్రిల్ 23

కల్తీచేయబడిన నీట్ కాజా సు అమ్మిన నేరానికి యిక్కడి కెనాల్‌రోడ్డులోని న్యూ అంధ్ర దర్బార్ హోటల్ ప్రొప్రయిటర్ శ్రీ సి కె హెచ్ యిందుకు పిర్యాదు అడిషనల్ జ్యూడిషియల్ మజిస్ట్రేట్ శ్రీ కె సత్యనారాయణరావు ఈ నెల 19 న రు 500 జరిమానా విధించారు ఈ కేసును విజయవాడ మున్సిపాలిటీ ఫుడ్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె రాధాకృష్ణమూర్తి దాఖలు చేశారు

ఆఫ్ఘనిస్తాన్-చెకోస్లోవేకియా వాణిజ్య ఒప్పందం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

వాణిజ్య, వస్తు మార్పిడి ఒప్పందంపై ఆఫ్ఘనిస్తాన్-చెకోస్లోవేకియా రెండు దేశాల ప్రతినిధులు ఒప్పందంపై నిన్న సంతకాలు చేశారని కాబూల్ రేడియో తెలియచేసింది

బంగ్లాతో టర్కీ దౌత్య సంబంధాలు

అంకారా ఏప్రిల్ 22

బంగ్లాదేశ్‌తో టర్కీ దౌత్య సంబంధాలను ఏర్పాటుచేసుకున్నట్లు టర్కీ విదేశాంగకార్యాలయం నేడు ప్రకటించింది

త్వరలో రాయబారులను మార్పిడి చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నది.

రేడియో

గురువారం ఏప్రిల్ 25

శక 1896 వైశాఖ 5

హైదరాబాద్ - ఎ

410.4 మీ 7140 కిలోహెర్జ్

6.10 భక్తిరంజని శ్రీరామ స్తవం, సంప్రదాయ కీర్తనలు, 6.15 సంస్కృత పఠనం కిరాతార్జునీయం - శేషవంతుల సంభాషణ 7.30 లలిత సంగీతం, గోష్ఠాం ఎన్నికియ బృందగానం: 1.10 చిత్రసీమ వరకూలు, కుంకుమ రేఖ, పల్లెటూరి చిన్నోడు, కాస్కేడర్ కూతురు, కన్న కొడుకు, భక్త ప్రహ్లాద 7.45 చిత్రసీమ ఎస్ వి రా సుబ్రహ్మణ్యం పాడిన పాటలు 8.00 రేడియోయ్యక ప్రసంగం - పాలంకి వెంకట రామచంద్రమూర్తి 8.15 లలిత సంగీతం, ఎ వి పావితి 8.30 వివాహ వయః పరిమితి పెంపుపై - కుటుంబ నియంత్రణ ప్రసంగం, 8.45 జానపద గేయాలు 9.30 అఖిల భారత వార్తలు 10.30 ప్రసార సమాప్తి

విజయవాడ

307.1 మీ (840 కిలోహెర్జ్)

6.00 భక్తిరంజని: దేశభక్తి గేయం, దీక్షితదాస్ కీర్తనలు సన్నుతి గీతాలు 7.30 భక్తి పిల్మ్ సంగీతం చేసకోదిలు అంతా మన మంచికే, మంత్ర హృదయాలు, 7.45 సంగీత రీతి (జానియర్లకు) 8.20 ఎమ్ వేదరాజు నాదస్వరం 11.45 చిత్రతరంగిణి పంచిరోజులు వచ్చాయి, నీకు నేనున్నాయి, చిత్ర జీవితం, ప్రేమనగర్, మానవుడు దానవుడు: 1.20 చిత్రతరంగిణి పంతోదారులు కిలాడీ బుల్లోడు, అబ్బాయి గారు అమ్మాయిగారు 2.10 ఎమ్ వేదరాజు నాదస్వరం 6.20 చిత్రతరంగిణి గుత్తవృత్తులు, బాకీదారుగారి అమ్మాయి చిన్నారి స్నేహితులు 6.30 జానపద గేయాలు 8.45 తరువాత పార్లమెంటులో 9.30 అఖిలభారత వార్తలు, 10.30 సమాప్తి

Raka PENS & BALL PENS
MANUFACTURED BY ASHOK TRADING CO.
35A, BOMBAY TIMBER MARKET
REAY ROAD, BOMBAY-10
REQUIRED STOCKISTS IN EVERRY CITY

హౌస్‌ఫుల్ కలక్షన్లతో నడుస్తూంది!
నవరోజూ 3 ఆటలు
సెంటిఫోర్ వంటకపు సెక్స్ క్వీన్
'జీసస్ అమన్' నటించిన
ఈనాడు విడుదల
మనోరంజన్ A
(ప్రైవేటు) లిమిటెడ్
సమర్పణ
RD బర్మన్
హృదయాలు
చిత్రమందిరం

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా, గుడివాడ తాలూకా జమీ దగ్గుమిల్లి గ్రామ పంచాయితీ ఎలక్ట్రాలో వి యాదిగువ ఉద్ధరించిన పనిచేయుటకు సీలు వేసిన టెండర్లు ది 3-5-74 వ తేదీమధ్యాహ్నం 2 30గ ంటలవరకు యాదిగువనంతకం చేసినవారిచే తీసుకొనబడును పదకు టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 3 గంటలకు టెండరు దార్ల సమక్షములో తెరువబడును ప్రతి టెండరుదారు సూటికి రు 5 00 లు (అక్షరాల అయిదు రూపాయలు) చొప్పున టెండరు దరావతు చెల్లించి సీలును టెండరుతో దాఖలు చేయవలెను ఏ ఒక్క టెండరునైనా లేక అన్ని టెండర్లనైనా నేను కారణము తెలుపకయే విరాకరించు హక్కు వంటాయి తికి తరువు మిగతా విషయములు ఆఫీసులో తెలుసుకొనవలయును

1. ఉరచెట్ల రిపేరుచేసి రేపులు కట్టుట.
ఎస్టిమేటు మొత్తం రు 20,000 లు
దరావతు మొత్తం రు 1 000 లు

శాకర్ల వెంకటరత్నం,
సర్పంచ్,
జమీదగ్గుమిల్లి గ్రామ పంచాయితీ
గుడివాడ తాలూకా
22.4.74.

ముచ్చటైన అచ్చుపనులకు
స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్
విజయవాడ-520004, ఫోన్ 75302.

ప్రశస్తంగా పనిచేయటానికి ప్రథమ స్థానం పొందినది ఎన్నుకొండి
టెక్స్‌మో



TEXMO
మోటార్ పంపుసెట్లు
మోనోబ్లాక్ సెట్లు
టెక్స్‌మో ఇండస్ట్రీస్
జ్ఞానాంబికా మిల్స్ పోస్టు, కోయంబత్తూరు 641029
VSK&COIH 607 TEL

బ్రాంచీలు 4-3-129 హిల్‌స్ట్రీట్, సికింద్రాబాద్-500003.
పార్క్‌రోడ్, విజయవాడ-520001.

టెండరు నోటీసు

తూర్పుగోదావరి జిల్లా, పిఠాపురం తాలూకా, పిఠాపురం మునిసిపాలిటీ పరిధిలో ఈ క్రింద పేర్కొనబడిన పనులకు సీలు వేసిన టెండర్లు ది 3-5-74 వ తేదీ మధ్యాహ్నం 2 30 గంటలవరకు యాదిగువనంతకం చేసినవారిచే తీసుకొనబడును పదకు టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 3 గంటలకు టెండరు దార్ల సమక్షములో తెరువబడును ప్రతి టెండరుదారు సూటికి రు 5 00 లు (అక్షరాల అయిదు రూపాయలు) చొప్పున టెండరు దరావతు చెల్లించి సీలును టెండరుతో దాఖలు చేయవలెను ఏ ఒక్క టెండరునైనా లేక అన్ని టెండర్లనైనా నేను కారణము తెలుపకయే విరాకరించు హక్కు వంటాయి తికి తరువు మిగతా విషయములు ఆఫీసులో తెలుసుకొనవలయును

1. ఉరచెట్ల రిపేరుచేసి రేపులు కట్టుట.
ఎస్టిమేటు మొత్తం రు 20,000 లు
దరావతు మొత్తం రు 1 000 లు

కాకినాడ తాలూకా,
పిఠాపురం మునిసిపాలిటీ
22.4.74.

నేషనల్ సేవింగ్స్ ప్రకటన

1974 ఏప్రియల్ 1వ తేదీ నుంచి
నేషనల్ సేవింగ్స్ సెక్యూరిటీలు,
అకౌంట్లమీద పెంచిన వడ్డీరేట్లు,
ఈ దిగువ కనబరిచారు

సెక్యూరిటీలు. అకౌంట్లు	ఇదివరకటి రేట్లు పాతకు	పెంచిన రేట్లు పాతకు
పోస్టాఫీసు సేవింగ్స్ బ్యాంక్	4%	5%
నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లు IV. V ఇష్యూలు	7.5% (చక్రవడ్డీ)	8.25% (చక్రవడ్డీ)
పోస్టాఫీసు టైమ్ డిపాజిట్లు:		
1 వం	6%	6.75%
2 వం	7%	7.5%
3 వం	7%	7.5%
5 వం	7.25%	8%
5 వం.ల పోస్టాఫీసు రికరింగ్ డిపాజిట్ అకౌంట్లు	6.75%	7.25%
10 వం.ల పోస్టాఫీసు సి టి డి అకౌంట్లు	4.75%	5.25%
15 వం.ల పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్లు	5.3%	5.8%

ఆదాయపు రియాయితీ లభిస్తుంది వడ్డీమీద పన్ను లేదు.

మిగిలిన పథకాలన్నిటిమీద లభించే వడ్డీని కలుపుకుని 3,000 రుల వరకు పన్ను లేదు

ఇప్పుడు పొదుపు చేయండి.
ఎక్కువ పొదుపు చేయండి.

జాతీయ పొదుపు మొత్తాల వ్యవస్థ
పో బా నం. 98 నాగపూర్
davp 741

విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి వెంకటేశ్వరరావు, ఎడిటర్ ఎ రామకోటారి, ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-520004, R. No. 1138/57.